క్లుప్తంగా

వర్క్ అడ్జెస్ట్‌మెంట్ ప్రక్రియ వాయిదా వేయాలి

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ కోర్టు పరిధిలో ఉన్నందున తాత్కాలిక ప్రాతిపదికన నియామకం చేయడానికి అనుసరించే ప్రక్రియలో భాగంగా విద్యాశాఖ కమిషనర్, పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఇచ్చిన ఉత్తర్వులు భిన్నంగా ఉన్నాయని అందువల్ల వర్క్ అడ్జెస్ట్‌మెంట్ ప్రక్రియ వాయిదా వేయాలని ఫ్యాప్టో ఏలూరు జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం పాఠశాల విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్, ఏలూరు జిల్లా విద్యాశాఖాధికారి డి.మధుసూధన రావుకు నాయకులు వినతిపత్రం అందజేశారు. నాయకులు పి.నారాయణ, జి.వెంకటేశ్వరరావు, ఆర్.రవి కుమార్, పీవీ నరసింహారావు, జి.కృష్ణ తదితరులున్నారు.

రజత గజాల సమర్పణ



రజత గజాలను సమర్పిస్తున్న భక్తులు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): స్థానిక పడమర వీధి వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో కొలువై ఉన్న లక్ష్మీ అమ్మవారి అలంకరణ నిమిత్తం నగరానికి చెందిన కురెళ్ల వెన్నప్ప స్వామి జ్ఞాపకార్థం ఆయన భార్య బేబీ సత్యవతి, కుమార్తెలు వడ్డి లక్ష్మీ లలితా శ్రీనివాస్, తిరుమలశెట్టి శ్రీదేవి కిషోర్ రజత గజాలను సమర్పించారు. 13.3 కిలోల వెండితో రూ.10 లక్షలతో రూపొందించిన రజత గజాలను గురువారం ఆలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఆంధ్ర రవి శంకర్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు రత్నాకరం శ్రీనివాస మూర్తి, ట్రస్ట్‌బోర్డు చైర్మన్ రాళ్లపల్లి మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్ట్

దెందులూరు: దెందులూరు శివారులో పేకాడుతున్న ఏడుగురిని అరెస్టు చేశామని ఎస్సై ఐ.వీర్రాజు తెలిపారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడారు. వారి నుంచి రూ.4500 స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు.

జూదాలపై అవగాహన ర్యాలీ

దెందులూరు: సంప్రదాయ క్రీడలు నిర్వహించాలని, చట్టవ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని గోపన్నపాలెం గ్రామసర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్ అన్నారు. గురువారం గోపన్నపాలెం, మసీదుపాడు గ్రామాల్లో కోడిపందాలు, పేకాటలను అరికట్టాలంటూ ఫ్లెక్సీలు చేతపట్టి అవగాహన ర్యాలీలు నిర్వహించారు. గ్రామ కార్యదర్శి యోహోషువా, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద



ఇండోర్ స్టేడియం వద్ద 2 కె రన్‌లో పాల్గొన్న యువతీ యువకులు



ముగ్గుల విజేతలకు బహుమతులు అందిస్తున్న సంఘం ప్రతినిధులు

ఏలూరు రూరల్/ఏలూరు (టూటౌన్): స్వామి వివేకానంద ప్రపంచ నలుమూలలా భారత ఖ్యాతిని చాటి చెప్పారని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివన్నారాయణ అన్నారు. స్వామి వివేకానంద 160 జయంతి సందర్భంగా బీజేవైఎం ఆధ్వర్యంలో ఏలూరు ఇండోర్ స్టేడియం వద్ద 2కె రన్ నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గారపాటి చౌదరి మాట్లాడుతూ స్వామి వివేకానంద భారత జాతి గర్వించదగ్గ యోగి అన్నారు. దేశం కోసం అహర్నిశలు శ్రమించిన వివేకానంద నేటికీ దేశ ప్రజల్లో స్ఫూర్తి నింపడం గర్వకారణమన్నారు. తొలుత స్టేడియం వద్ద ప్రారంభమైన రన్ ఫైర్‌స్టేషన్, పోలీస్ పేరేడ్ గ్రౌండ్ మీదగా తిరిగి స్టేడియానికి చేరింది. ఈ పోటీల్లో మొదటి 10 స్థానాల్లో నిలిచిన యువతీ, యువకులకు నిర్వాహకులు నగదు బహుమతితో పాటు మెమెంటో, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో యువమోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిట్ట వంశీ, జిల్లా అధ్యక్షుడు నుదురుపాటి కృష్ణ, బీజేపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు జ్యోతిసుధాకర్‌కృష్ణ, చైతన్య, శర్మ తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద యువతకు ఆదర్శం

ఏలూరు (టూటౌన్): స్వామి వివేకానందను నేటి తరం యువత ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద 160వ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పించారు. డీఈఓ కార్యాలయ ఆవరణలోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద బీజేపి ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివన్నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గారపాటి చౌదరి, జిల్లా అధ్యక్షుడు కొర్లల సుధాకర కృష్ణ, పశ్చిమ మండల అధ్యక్షుడు నడపన దానభాస్కరరావు, సెంట్రల్ అధ్యక్షులు బాడిత నారాయణరావు, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు నుదురుపాటి కృష్ణ చైతన్య శర్మ, ఉత్తర మండల అధ్యక్షులు లక్కోజు అనిల్ ఆచార్య తదితరులు పాల్గొన్నారు.

● 3వ డివిజన్ నవాబ్ పేట మారుతి నగర్లో స్వామి వివేకానంద ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో కాకర్లమూడి రామకృష్ణ మాట్లాడారు. వివేకానంద ఆలోచనలు, బోధనలు నేటి యువతరానికి ఆదర్శనీయమన్నారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఫౌండేషన్ చైర్మన్ కర్రి వేణుగోపాలరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో బల్నీడు నరసింహారావు, నేతల రేమేష్ బాబు, కొండబాబు, బండ్ల శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

రంగవల్లులతో ఎన్నో ప్రయోజనాలు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): తెలుగు వాకిట పెట్టే రంగవల్లులతో (ముగ్గులు) ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని హిందూ యువజన సంఘం యాజమాన్య కమిటీ అధ్యక్షుడు యర్రా సోమలింగేశ్వరరావు అన్నారు. హిందూ యువజన సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు, స్వామి వివేకానంద జయంతి కార్యక్రమం గురువారం స్థానిక వైఎంహెచ్ఏ హాలులో నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీలు గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు మరో ఆరుగురికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సోమలింగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగువారి సంప్రదాయ పండుగల్లో సంక్రాంతి పెద్ద పండుగని మన తెలుగు సంస్కృతి సంప్రదాయాలను ప్రోత్సహించడానికి హిందూ యువజన సంఘం ఎప్పుడూ ముందుంటుందన్నారు. వాకిలిలో ముగ్గులు వేయడం ద్వారా ఇంటిలోకి క్రిమికీటకాలు ప్రవేశించవని, మహిళలకు శారీరక వ్యాయామం ముగ్గులు వేసే రూపంలో దొరుకుతుందన్నారు. ప్రధాన కార్యదర్శి కేవీ సత్యనారాయణ, కార్యనిర్వాహక కమిటీ ప్రధాన కార్యదర్శి మజ్జి కాంతారావు, కార్యనిర్వాహక కమిటీ సహాయ కార్యదర్శి కేబీ రావు మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలు చాలా గొప్పవన్నారు. కార్యక్రమంలో హిందూ యువజన సంఘం ప్రతినిధులు ఇరదల ముద్దుకృష్ణ, వేమా కోటేశ్వరరావు, కానాల బాలవెంకట రమేష్, ఎల్.వెంకటేశ్వరరావు, గాదంశెట్టి శ్రీనివాసరావు, శలా కోటి వీరయ్య, వేణు గోపాల్ లునాని, ఎం.సూర్యనారాయణ యాదవ్, దువ్వి హేమ సుందర్, కె.హేమంత్ కుమార్, బంక రామ్మోహన్ రావు పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియం వాకర్స్ ప్రెసిడెంట్‌గా కొండలరావు



కొండలరావును అభినందిస్తున్న వాకర్స్ ప్రతినిధులు

ఏలూరు (టూటౌన్): ఏలూరు ఇండోర్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా డీఈ కొండలరావు ఆరో సంవత్సరం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన్ని స్థానిక ఇండోర్ స్టేడియంలో గురువారం ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ వరుసగా ఆరో సంవత్సరం తనను అధ్యక్షునిగా ఎన్నుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. త్వరలోనే వాకర్స్ అసోసియేషన్ తరుపున వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. వాకర్స్ స్టేట్ గవర్నర్ మురళి మోహన్ మాట్లాడుతూ ఏలూరులో ఉన్న 15 వాకర్స్ అసోసియేషన్లలో ఏలూరు ఇండోర్ స్టేడియం వాకర్స్ ప్రథమ స్థానంలో ఉందన్నారు. పలువురు వాకర్స్ ప్రతినిధులు డీఈ కొండలరావును అభినందించారు. కార్యక్రమంలో జిల్లా గవర్నర్ కృష్ణమూర్తి, వైఎస్ఎన్ సత్యనారాయణ, ఐఎంఆర్ మోహన్‌రావు, కార్యదర్శి సత్యనారాయణ రాజు, కోశాధికారి మెహర్ కుమార్, జాయింట్ సెక్రెటరీ మల్లిపూడి రాజు, రాధాకృష్ణ, వి.అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

దోసపాడు భూములను పేదలకు పంచాలి



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

ఏలూరు (టూటౌన్): జిల్లాలోని దెందులూరు మండలం దోసపాడులో భూస్వాముల చేతుల్లో ఉన్న అసైన్డ్ భూములను స్థానిక పేదలకు పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు కోరారు. స్థానిక పవరుపేటలోని సంఘ కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎనిమిది నెలల నుంచి పేదల భూములు పేదలకు ఇవ్వాలని ఆందోళన చేస్తున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. దళితుల భూములను గత 25 సంవత్సరాలుగా అనుభవిస్తున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో పేదలకు చెందిన ప్రభుత్వ భూములు 16 రకాలు ఉన్నాయన్నారు. వీటిలోని అసైన్డ్ భూములను దెందులూరు మండలం కొవ్వలి, దోసపాడు, పోతునూరు గ్రామాల్లో వందల ఎకరాలు భూస్వాములు ఆక్రమించుకొని అనుభవిస్తున్నారని తెలిపారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు అంతగాని ఆనందరావు,మని, జాన్‌రాజు, భూపోరాట నాయకులు నాగేంద్ర,తేరో జమ్మ, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు



అన్నమాచార్య సంకీర్తనలు గానం చేస్తున్న సాయివల్లీ ప్రియ

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): స్థానిక రామచంద్రరావు పేట వేంటకేశ్వర స్వామి దేవస్థానంలో త్రిసప్తాహ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఉదయం స్వామి వారికి సుప్రభాత సేవ, నిత్యార్చన, విష్ణు సహస్రనామ పారాయణ చేసి, నిత్య కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారికి విశేష అలంకరణ చేసి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి తీర్థ ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం వనమాల సాయివల్లీ ప్రియ అన్నమాచార్య, రామదాసు సంకీర్తనామృత గానం చేసి అలరించారు. తెనాలికి చెందిన నోరి నారాయణ మూర్తి శ్రీమద్రామాయణం - బాలకాండ అనే అంశంపై ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. రాత్రి 7.30 గంటలకు మచిలీపట్నంకు చెందిన మడమల రాంబాబు భాగవతార్ గజేంద్రమోక్షం అనే అంశంపై చేసిన హరికథా కాలక్షేపం కట్టుకుంది. ఆలయ అర్చకులు కిళాంబి మారుతీ శ్రీనివాస రామానుజాచార్యులు విశేష పూజలు చేయగా, ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ తోలేటి శ్రీనివాస్, కార్యనిర్వహణాధికారి ఆంధ్ర రవిశంకర్ కార్యక్రమాలు పర్యవేక్షించారు.

కోడి పందేలు, జూదం, గుండాటలపై నిషేధం



పెంచల్ కిషోర్, ఆర్డీఓ

ఏలూరు(మెట్రో): కోడి పందేలు, జూదం, గుండాట తదతర జూదక్రీడలు నిషేధమని ఏలూరు ఆర్డీఓ కె.పెంచలకిషోర్ పేర్కొన్నారు. కోర్టు ఉత్తర్వులు ప్రకారం జూదక్రీడలపై నిషేదాజ్ఞలు అమలు చేస్తున్నామని, ఈ ఉత్తర్వులు ఉల్లంగించిన వారిపై తీవ్రమైన క్రిమినల్ చర్యలు తీసుకొంటామని ఆయన పేర్కొన్నారు. ఈ విషయములో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అసాంఘిక కార్యాకలాపాలకు పాల్పడే వ్యక్తులు, ప్రదేశాల సమాచారం తహసీల్దార్, స్టేషన్ హౌస్ ఆఫీసర్, వీఆర్వో ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శిలలో ఎవరో ఒకరికి తెలియజేయాలని కోరారు. ఈ సమాచారం తెలియజేసినవారి వివరాలు రహస్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. ఏలూరు రెవిన్యూడివిజన్ పరిధిలోని ప్రజలందరూ హైకోర్ట్ ఆదేశాల ప్రకారం జూదక్రీడలకు దూరంగా ఉండాలని ఆదేశించారు. రైతులు, ప్రజలు కష్టపడి సంపాదించిన సంపాదనను వృథా చేయకుండా సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులు, బంధువులతో నిర్వహించుకోవాలని సూచించారు.

బరులను ధ్వంసం చేసిన పోలీసులు

పెదవేగి : మండలంలోని కూచింపూడి గ్రామంలో కోడిపందేల బరులను తహసీల్దార్ ఎస్.నాగరాజు, ఎస్సై లక్ష్మణ్ తమ సిబ్బంది గురువారం ధ్వంసం చేశారు. కోడిపందెలు, పేకాటలు నిర్వహిస్తే ఎంతటి వారినైనా చట్ట పరంగా చర్యలు చేపడతామని వారు హెచ్చరించారు.

హాకీకి పూర్వ వైభవం తీసుకొద్దాం



హాకీ క్రీడాకారిణిలను పరిచయం చేసుకుంటున్న హాకీ ఆంధ్రప్రదేశ్ సభ్యుడు రాజశేఖర్

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): క్రీడా స్ఫూర్తితో ముందడుగు వేస్తే విజయం తథ్యమని హాకీ ఆంధ్రప్రదేశ్ సభ్యుడు, రాజ్ భవన్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పీఎస్ రాజశేఖర్ అన్నారు. స్థానిక సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తోన్న 13వ ఆంధ్రప్రదేశ్ సీనియర్ మహిళల అంతర్ జిల్లా హాకీ చాంపియన్‌షిప్ పోటీలకు గురువారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ క్రీడ హాకీకి పూర్వ వైభవం తీసుకురావాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందని పిలుపునిచ్చారు. తొలుత కాకినాడ, అనంతపురం జిల్లా జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకుని సెమీ ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించారు. పోటీల్లో కాకినాడ, విశాఖపట్నం జట్లు తుది పోరుకు చేరుకున్నాయి. కార్యక్రమంలో హాకీ అసోసియేషన్ ఏలూరు జిల్లా కార్యదర్శి సతీష్, పరిశీలకుడు రవిరాజా తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



సెయింట్ అంథోని పాఠశాలలో కోలాటమాడుతున్న విద్యార్థులు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): నగరంలోని క్రైస్తవ పాఠశాల సెయింట్ ఆంథోని ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో గురువారం సంక్రాంతి సంబరాలు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ వేషధారణలతో పాల్గొన్నారు. మగపిల్లలు పంచె కండువాలతో, ఆడపిల్లలు ఓణీ, పరికిణీలతో ముచ్చటగొలిపారు. భోగి మంటలు వేసి, పొంగలి వండి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తోట ఎడ్వర్డ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో జాతీయతా భావాన్ని పెంపొందించి, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అయిన భారతదేశ ఔన్నత్యాన్ని విద్యార్థులకు తెలియచేయాలనే సదుద్దేశంతోనే తమ పాఠశాలలో కులమతాలకు అతీతంగా అన్ని పండుగలనూ విద్యార్థులతో చేయిస్తూ ఆయా పండుగల విశిష్టతను తెలియజేస్తున్నట్లు చెప్పారు.

ఉపాధి పథకంలో అవినీతిపై ఫిర్యాదు



డ్వామా పీడీ రాంబాబుకు వినతి పత్రం అందిస్తున్న నాయకులు

ఏలూరు (టూటౌన్): ఉపాధి హామీ పథకంలో అవినీతికి పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఏలూరు జిల్లా కమిటీ కోరింది. ఈమేరకు జిల్లా ఉపాధి హామీ పీడీ డి.రాంబాబుకు సంఘం ఆధ్వర్యంలో నాయకులు గురువారం వినతి పత్రం అందజేశారు. గ్రామాల్లో పనిచేయని వారికి మస్తర్లు వేసి పనికి వచ్చే కూలీలకు అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం, ఉంగుటూరు, పెదవేగి, దెందులూరు, లింగపాలెం, చింతలపూడి మండలాల్లో అవినీతిపై వార్తలు వస్తున్నాయని తెలిపారు. వీటిపై విచారణ చేసి బాధ్యులైన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి పి.శ్యామకృష్ణ, అధ్యక్షుడు ఎం.జీవరత్నం, ఉపాధ్యక్షుడు ఎ.రవి పాల్గొన్నారు.

నాడు-నేడు పనులను వేగవంతం చేయాలి



కేఆర్‌పురం ఐటీడీఏలో అధికారులతో సమీక్షిస్తున్న జేసీ అరుణ్‌బాబు

బుట్టాయగూడెం : కేఆర్‌పురం ఐటీడీఏ పరిధిలో గల మండలాల్లో జరుగుతున్న నాడు-నేడు పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్, ఇన్‌చార్జి ఐటీడీఏ పీఓ పి.అరుణ్‌బాబు అన్నారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో నాడు- నేడు పనులతో పాటు ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ, మలేరియా, శిశు సంక్షేమ శాఖ, తదితర అధికారులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు-నేడులో చేపట్టిన పనుల్లో నాణ్యతాలోపాలు లేకుండా చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా పాఠశాలల్లో మరుగుదొడ్ల ప్రహరీల నిర్మాణాలు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మెనూ సక్రమంగా అమలు జరిగేలా చూడాలని సీడీపీఓలను ఆదేశించారు. గిరిజన ప్రాంతంలో అందిస్తున్న వైద్యసేవలను డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌ఓలను అడిగి తెలుసుకున్నారు. గిరిజనులకు మెరుగైన వైద్యసేవలు అందించే విధంగా కృషి చేయాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామాల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా కచ్చితమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో డీడీ నాయుడు, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ రమాదేవి, డీఎంఓ ప్రసాద్, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సొంతింటి కల్పనే లక్ష్యం

పెదవేగి : ప్రభుత్వ ప్రోత్సాహకాలతో చక్కటి గృహాలను నిర్మించుకోవాలని ఏలూరు ఆర్డీఓ పెంచల కిషోర్ అన్నారు. పెదవేగి మండలం లక్ష్మీపురం పంచాయతీ ఎంఆర్‌సీ కాలనీలోని జగనన్న లే అవుట్‌లోని నూతనంగా నిర్మించుకుంటున్న గృహాలను తహసీల్దార్ ఆధ్వర్యంలో ఆయన పరిశీలించారు. లబ్ధిదారులతో ఆయన మాట్లాడారు. అర్హులందరికీ సొంతిల్లు అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం చేస్తోందని అన్నారు. ఆయన వెంట తహసీల్దార్, వీఆర్‌ఓలు, సిబ్బంది ఉన్నారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	20	అరటి కాయ (1)	05-07
వంకాయలు (గులాబీ)	44	చిక్కుడు కాయలు	56
వంకాయలు (కాంతులు)	54	చామదుంపలు	56
వంకాయలు (తెలుపు)	--	ములక్కాడలు	10-12
బెండకాయలు	54	కంద	36
పచ్చిమిర్చి	34	బీట్‌రూట్	40
కాకర కాయలు	34-38	కీరా దోస	60
బీరకాయలు	40	ఫ్రెంచ్‌బీన్స్	56
బీరకాయలు (పందిరి)	50	అల్లం	60
క్యాబేజీ	16	కొత్తిమీర (కట్ట)	15
క్యారెట్	30	పాలకూర	10
దొండకాయలు	40	చుక్కకూర	10
బంగాళదుంపలు	26	తోటకూర	10
ఉల్లిపాయలు	26	గోంగూర	06
గోరుచిక్కుడు	50	పుదీనా	05
దోసకాయలు	32	బఠాణీ	60
అనబకాయ (1)	20-25	క్యాప్సికమ్	66
పొట్లకాయ(1)	20	చిలకడదుంప	32

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	31
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	33
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	36
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	00

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	13
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	16
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	32
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	26
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	22
ఏలూరు - బీహెచ్‌ఈఎల్	22.15	34820	25
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	09.00	4794	26
ఏలూరు -తిరుపతి	16.00	4830	28
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	00
ఏలూరు -విశాఖపట్నం	22.00	4838	00

రూ.88.49 లక్షలతో మిగులు బడ్జెట్



జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి

జంగారెడ్డిగూడెం: రూ. 88.49 లక్షల రూపాయల మిగులు బడ్జెట్ ఆమోదం పొందింది. గురువారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో బడ్జెట్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి అధ్యక్షత వహించగా, అధికారులు బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బడ్జెట్ ప్రారంభ నిల్వ రూ. 3,02,86,610 ఉండగా, ఈ ఏడాది మొత్తం ఆదాయం రూ.16.76కోట్లు కాగా, మొత్తం వ్యయం రూ.18.91 కోట్లుగా చూపారు. దీనిలో రూ.1.4 కోట్లు నీటి సరఫరాకు, రూ. 0.90కోట్లు మురుగునీటి పారుదలకు, రూ. 1.34 కోట్లు రహదారులకు, పార్కులకు రూ.0.70 కోట్లు, వీధిలైట్లకు రూ. 0.49 కోట్లు, ప్రజారోగ్యం, మార్కెట్‌కమ్యూనిటీ హాల్ నిర్వహణకు రూ. 1.20 కోట్లు కేటాయించారు. మురికివాడల అభివృద్ధికి 40శాతం (నికర నిధులు) కేటాయించగా, రూ. 1.62 కోట్లు ఖర్చును చూపారు. ఎస్సీల అభివృద్ధికి రూ. 0.91కోట్లు, ఎస్టీల అభివృద్ధికి రూ. 0.45కోట్లు, మహిళా శిశు సంక్షేమానికి రూ. 0.30కోట్లు, విభిన్న ప్రతిభావంతుల అభివృద్ధికి రూ. 0.18 కోట్లు కేటాయించారు. ఒప్పంద కార్మికుల జీతభత్యాల కోసం రూ. 3.34 కోట్లు ఖర్చుగా చూపించారు. పరిపాలన వ్యయం కింద రూ. 0.65 కోట్లు కేటాయించారు. కార్యకలాపాలు, నిర్వహణ కోసం రూ. 5.35కోట్లు, కార్యక్రమాలు ఖర్చులు 0.07 కోట్లు కేటాయించారు. వీటన్నింటి మొత్తంగా 9.45 కోట్లు వ్యయం అవుతుందని బడ్జెట్‌లో చూపారు. బడ్జెట్ సమావేశం అనంతరం జరిగిన సాధారణ సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. కాగా, కౌన్సిల్ సభ్యులు పలువురు మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయంలో ఏం జరుగుతుందో తమకు తెలియడం లేదని, అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని సభ్యులు ధ్వజమెత్తారు. ఏ సమాచారం సక్రమంగా ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో వైస్ చైర్మన్‌లు, ముప్పిడి అంజి, కంచర్ల వాసవీ రత్నం, కమిషనర్ పి.భవానీ ప్రసాద్, ఆయా శాఖల అధికారులు, కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.